## గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

భూత్పూర్ : మద్దిగట్లలో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

భూత్పూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని పలు గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో రూ.28లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. గురువారం మండలంలోని కర్వెన గ్రామంలో రూ.6లక్షల, చౌలతండాలో రూ.3లక్షలు, పాతమొల్గరలో రూ.5లక్షలు, మద్దిగట్లలో రూ.10లక్షలు, మండల పరిషత్ నిధులతో మరో రూ.4లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం లోపించకుండా ప్రతి వీధిలో సీసీరోడ్ల నిర్మాణాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ రాజు, ఎంపీడీవో ప్రభాకర్, ఏఈ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

## నెలాఖరులోగా బియ్యం సరఫరా చేయాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవినాయక్

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 15 : ఈనెలాఖరులోగా సీఎంఆర్ బియ్యం ఎఫ్‌సీఐ కి సరఫరా చేయాలని కలెక్టర్ రవినాయక్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మందిరంలో సీఎంఆర్ బియ్యం సరఫరాపై సమీక్షించారు. వానకాలం సీజన్‌కు సంబంధించి 24శాతం మేర మిల్లర్లు ఎఫ్‌సీఐకు సీఎంఆర్ బియ్యం సరఫరా చేశారన్నారు. మిగిలిన 58109.98 మెట్రిక్ టన్నుల బియ్యం ఈనెల 29వ తేదీలోగా సరఫరా చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ మోహన్‌రావు, పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్, డీఎం ప్రవీణ్, మేనేజర్ అనిత్ ఉన్నారు.

## పోలియో చుక్కలు వేయించాలి

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 15 : ఐదేండ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం పట్టణంలోని నైపుణ్య శిక్షణ అభివృద్ధి కేంద్రంలో పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లాలోని వైద్యాధికారులు, ఎంఎల్‌హెచ్‌పీ, రూట్ సూపర్‌వైజర్లకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలియో వస్తే అంగవైకల్యం ఏర్పడుతుందన్నారు. నివారణకు మార్చి 3న పల్స్ పోలియో ద్వారా చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలన్నారు. కార్యక్రమంలో డీఐవో శైలజ, ఎస్ఎంవో అజహర్, ఎంపీహెచ్‌ఈవో గోవిందరాజు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు

నారాయణపేట, ఫిబ్రవరి 15 : జిల్లాలోని 18 రకాల కులవృత్తిదారులకు వారి జీవనోపాధికి సంబంధించిన అంశాలపై శుక్రవారం పట్టణంలోని శీల గార్డెన్ ఫంక్షన్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జనరల్ మేనేజర్ రామసుబ్బారెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సులో 18 రకాల కులవృత్తిదారులకు రిజిస్ట్రేషన్, నైపుణ్య పెంపుదల, శిక్షణ, జీవనభృతి తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారన్నారు. సదస్సును కులవృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### ఆర్థిక అక్షరాస్యతపై..

నారాయణపేట రూరల్, ఫిబ్రవరి 15 : ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ లావాదేవీలపై పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నాబార్డు, జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటేడ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ లావాదేవీలు, జీరో అకౌంట్, కేవైసీ, డీడీ, చలానా, నెఫ్ట్ తదితర అంశాలపై వివరించారు.

## స్కాలర్‌షిప్‌నకు 30 మంది ఎంపిక

పాలమూరు, ఫిబ్రవరి 15 : విద్యార్థినుల ఉన్నత చదువుల కోసం విప్రో కంపెనీ అందిస్తున్న సంతూర్ స్కాలర్‌షిప్‌లకు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థినులు 30 మంది ఎంపికయ్యారు. వీరికి ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ స్కాలర్‌షిప్ మంజూరు పత్రాలను గురువారం అందజేశారు.

**Andhra Pradesh State Financial Corporation**
(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
**RANGA REDDY (WEST) BRANCH**

**PUBLIC NOTICE**

This is to inform to the public at large that A.P.State Financial Corporation has sanctioned a medium term loan of Rs.350.00 lakhs to **M/s.Ravi Hospital**, located at LIG 564& 565, Road No.3, KPHB Colony, Kukatpally, Medchal- Malkajgiri District for renovation of existing hospital building, replacement of the old furniture and to meet the working capital requirements ***under MSME-MTL Scheme***. The promoter is offering the following property towards Collateral Security for the above medium term loan and submitted the documents/title deeds with an intention to create equitable mortgage in favour of our Corporation.

**SCHEDULE OF PROPERTY**

**Sri Golkonda Ravi Kumar** is offering freehold interest in All that Shop Nos.13-115/8 and 13-115/9 constructed on Plot No.20 along with land admeasuring 200.00 Sq.yds., covered by Sy.No.70, situated at Block No.1, Badepally Village, JadcherlaMandal, Mahbubnagar District, together with easementary rights and buildings constructed/to be constructed thereon. The property is bounded by North: 20' Wide Road, South: 80' Wide Road, East: Plot of M.Bharath Reddyand West: Plot of Gopal Reddy.

The surety is claiming title to the above property by virtue of Regd. Settlement Deed Doc.No.8235/2021 dated 23.06.2021.

Therefore, public are hereby cautioned not to enter into any contracts / agreement with the above borrower / surety in respect of above property. If any person / Financial Institution / Bank have any objections, with regard to the said property, please inform the undersigned in writing with documentary proof within 7 days from the date of this notice, otherwise the Corporation will proceed with equitable mortgage by way of Deposit of title deeds. Thereafter, no complaints shall be entertained and the mortgage created in favour of corporation is valid and binding on all the concerned.

**Sd/-**
**SENIOR BRANCH MANAGER**
RANGAREDDY (WEST) BRANCH
A.P.STATE FINANCIAL CORPORATION

Date: 14.02.2024
Place: Hyderabad

5-9-194, Chirag Ali Lane, P.B.No:165, Hyderabad - 500 001
9866512501, 040 23201646, 23202550, 23202551, Fax :(040)-23202972
e-mail rrw-general@tgsfc.inURL:apsfc.com

**నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్**

**WANTED**
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437-All

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

# సేవాలాల్ సేవలు మరువలేనివి..

పాలమూర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

రాజాపూర్‌లో పూజలు చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

- ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, జీఎంఆర్, అనిరుధ్‌రెడ్డి

పాలమూరు, ఫిబ్రవరి 15 : మహబూబ్‌నగర్ పట్టణంలోని పద్మావతి కాలనీ అయ్యప్ప కొండపై గల మహరాజ్ ఆలయం ప్రాంగణంలో సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ రవినాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజనుల కోసం సేవాలాల్ మహరాజ్ కృషి మరువలేనిదన్నారు. కలెక్టర్ రవినాయక్ మాట్లాడుతూ చదువుతో అభివృద్ధి సాధ్యమని గ్రహించి గిరిజనుల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ మహరాజ్ అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్, అదనపు కలెక్టర్ మెహన్‌రావు, డీటీడీవో చత్రూనాయక్, సోషల్ వెల్ఫేర్ ఇన్‌చార్జి డీడీ పాండు, జెడ్పీటీసీ కల్యాణ్‌నాయక్, ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రానాయక్, ప్రధాన కార్యదర్శి దేవజానాయక్, కోశాధికారి గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### ఉత్సాహంగా శోభాయాత్ర..

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా పట్టణంలో శోభాయాత్రను గిరిజన సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లాక్‌టవర్ చౌరస్తా నుంచి ప్రధాన రోడ్డు గుండా నిర్వహించిన ర్యాలీలో గిరిజనులు వందలాదిగా ఉత్సాహంగా పాల్గొన్నారు. గిరిజన యువతులు, మహిళలు నృత్యాలు, కోలాటాలతో ఆకట్టుకున్నారు.

### భూత్పూర్‌లో..

భూత్పూర్, ఫిబ్రవరి 15 : గిరిజనుల ఆరాధ్య దైవం సంత్‌సేవాలాల్ మహరాజ్‌ను నేటి తరం యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం సంత్‌సేవాలాల మహరాజ్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని కేఎంఆర్ ఫంక్షన్‌హాలులో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్‌పై ఉన్న గౌరవంతో గిరిజన ప్రభుత్వం ఉద్యోగులకు అధికారికంగా సెలవును ప్రకటించింది. అదేవిధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో సేవాలాల్ ఆలయాన్ని నిర్వహించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, తాసీల్దార్ రాజు, మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్, సేవాలాల్ ప్రొగ్రాం ప్రత్యేకాధికారి బాలస్వామి, గిరిజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

### రాజాపూర్‌లో..

రాజాపూర్, ఫిబ్రవరి 15 : గిరిజనుల అరాధ్యదైవం సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయ అవరణలో గిరిజనులతో కలిసి భవానీమాత, సేవాలాల్ మహరాజ్‌కు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సంత్ సేవాలాల్ గిరిజనులకు ధర్మమార్గం వైపు నడిపిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుశీల, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, కృష్ణయ్య, శ్రీనివాస్‌నాయక్, సతీశ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### బాలానగర్‌లో..

బాలానగర్, ఫిబ్రవరి 15 : మండలంలోని పెద్దాయపల్లి చౌరస్తాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి, భోగ్ బండార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, జెడ్పీటీసీ కల్యాణి, ఎంపీపీ కమల, జీసీసీ మాజీ చైర్మన్ వాల్యానాయక్, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, గిరిజన నాయకులు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బాలునాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మంజూనాయక్, లక్ష్మణ్‌నాయక్ పాల్గొన్నారు.

### జడ్చర్ల పట్టణంలో..

జడ్చర్ల, ఫిబ్రవరి 15 : సంత్‌సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను గురువారం జడ్చర్లలో ఘనంగా నిర్వహించారు. సిగ్నల్‌గడ్డ నుంచి గిరిజనులు సేవాలాల్ చిత్రపటాన్ని వాహనంపై ఉంచి శోభాయాత్రను శంకరాయపల్లి తండా సమీపంలోని సంత్‌సేవాలాల్ ఆలయం వరకు నిర్వహించారు. అనంతరం మహబోగ్‌బండారు కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా రకర్తదానం చేశారు.

### మిడ్జిల్‌లో..

మిడ్జిల్, ఫిబ్రవరి 15 : గిరిజనుల జీవితాల్లో మార్పుతీసుకొచ్చిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని తాసీల్దార్ రాజునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూజలు చేశారు. అంతకుముందు గిరిజన నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ వైస్ చైర్మన్ అల్వాల్‌రెడ్డి, ఎంపీటీసీ గౌస్, నాయకులు లక్ష్మణ్‌పవార్, శ్రీనునాయక్, తిరుపతినాయక్ పాల్గొన్నారు.

### అడ్డాకుల మండలంలో..

మూసాపేట(అడ్డాకుల), ఫిబ్రవరి 15 : అడ్డాకుల మండలంలోని తిమ్మాయిపల్లి తండాలో సద్గురు సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి హాజరై భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయనను తండావాసులు సాంప్రదాయ పద్ధతులతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జితేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ శెట్టి నాయక్, మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్, ఎంపీటీసీ రంగన్నగౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, హర్యానాయక్, గాంధీ నాయక్, రవి, హీరాలాల్ పాల్గొన్నారు.

భూత్పూర్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

## నెగ్గిన అవిశ్వాసం

గండీడ్, ఫిబ్రవరి 15 : గండీడ్ పీఏసీసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిపై గురువారం పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. వైస్ చైర్మన్‌గా ఉన్న లక్ష్మీనారాయణ ప్రవేశపెట్టిన అవిశ్వాసం మేరకు శ్రీనివాస్‌రెడ్డిపై నెగ్గడంతో లక్ష్మీనారాయణ పీఏసీసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## నేడు ఆటోలు బంద్

దేవరకద్ర, ఫిబ్రవరి 15 : దేవరకద్ర మండలంలో శుక్రవారం ఆటోలను బంద్ చేస్తామని ఆటో యూనియన్ మండలాధ్యక్షుడు కుర్వ రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం చేయడంతో ఆటో వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రతినెలా రూ.12వేలు ఇస్తామని ఇంత వరకు అమలు చేయడంలేదన్నారు. ఆటోల బంద్‌కు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## బంద్‌ను విజయవంతం చేయాలి

ఊట్కూర్, ఫిబ్రవరి 15 : దేశవ్యాప్తంగా రైతులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించ తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ నాయకుడు సిద్ధు, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం నాయకుడు వెంకట్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మల్లేశ్, గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని బిజ్వారంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.

## జాతరకు ప్రత్యేక బస్సులు

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 15 : జడ్చర్ల సమీపంలోని గంగాపురం జాతరకు శుక్రవారం నుంచి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం సుజాత గురువారం ప్రకటనలో తెలిపారు.

## ఉచిత కోచింగ్ ప్రారంభం

పాలమూరు, ఫిబ్రవరి 15 : స్థానిక ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో గురువారం బీకాం తృతీయ సంవత్సరం విద్యార్థులకు ఎంకాం ప్రవేశ పరీక్ష ఉచిత కోచింగ్‌ను ప్రారంభించారు. ఈ కోచింగ్‌లో కామర్స్ విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకులు ఎంకాం ప్రవేశ పరీక్షకు సంబంధించిన అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

## మైనార్టీలకు ఉచిత శిక్షణ

మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 15 : రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో శిక్షణ, ఉపాధి, ప్లేస్‌మెంట్ పథకం కింద సిటీ అకాడమీ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో విద్యావంతులైన నిర్యుద్యోగ ముస్లిం మైనార్టీ యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి రవీంద్రనాథ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఫ్రీ-ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ కోర్సులో శిక్షణ ఉంటుందని, ఈనెల 21లోగా దరఖాస్తులను పాల్కొండ సమీపంలో గల ఐడీవోసీ బిల్డింగ్ రెండో అంతస్తులోని 205 రూం నెంబర్‌లో మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

# పారిశుధ్య సమస్యలేకుండా చర్యలు

- జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

పాలమూరు : మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి

పాలమూరు, ఫిబ్రవరి 15 : గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జెడ్పీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో పారిశుధ్య నిర్వహణ, అదనపు మౌలిక సదుపాయాలు కల్పన పనులను చేపట్టాలన్నారు. కౌకుంట్ల మండలంలో పీహెచ్‌సీ భవనానికి రూ.75లక్షల నిధుల కేటాయింపునకు తీర్మానం చేసి ఆమోదించారు. ఈనెల 29న జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై చర్చించనున్నట్లు ఆమె తెలిపారు. సమావేశంలో జెడ్పీ సీఈవో రాఘవేంద్రరావు, డిప్యూటీ సీఈవో శర్మ, వైస్ చైర్మన్ యాదయ్య పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

మూసాపేట, ఫిబ్రవరి 15 : పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం లభిస్తుందని తాసీల్దార్ బ్రహ్మంగౌడ్ అన్నారు. మండలంలోని తుంకినిపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు మన గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పరితపిస్తుంటారని, వారికి సహకరిస్తూ ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషిచేయాలని సూచించారు. అనంతరం ఆయన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మణ్‌గౌడ్, గ్రామస్తులతోపాటు కలిసి పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### పారిశుధ్య కార్మికులకు సన్మానం

ఊట్కూర్, ఫిబ్రవరి 15 : గ్రామ పంచాయతీ కార్మికులు, సిబ్బంది సేవలు అభినందనీయమని ఎంపీడీవో ధనుంజయగౌడ్ అన్నారు. పారిశుధ్య వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు, సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూర్యప్రకాశ్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఏఎన్ఎం శైలజ ఉన్నారు.

### పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

దేవరకద్ర/దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), ఫిబ్రవరి 15 : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని పేర్కొన్నారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీ కార్మికులకు అధికారులు ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కౌకుంట్ల మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామపెద్దలు కిషన్‌రావు, చంద్రారెడ్డి, జయన్న, సత్యన్న, రామచంద్రయ్య, బాలకిష్టన్న తదితరులు ఉన్నారు.



దేవరకద్ర : కార్మికులను సన్మానిస్తున్న అధికారులు

## డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

బాలానగర్, ఫిబ్రవరి 15 : జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని కేతిరెడ్డిపల్లిలో చోటుచేసుకున్నది. ఎస్సై తిరుపాజీ కథనం ప్రకారం.. నెల్లూరు జిల్లా వెంకటాచెరుకు చెందిన వెంగయ్య(42) బతుకుదెరువు కోసం రాజాపూర్ మండలం ఈద్గాన్‌పల్లి సమీపంలో బొగ్గు పరిశ్రమలో కూలి పని చేసేవాడన్నారు. గురువారం ఉదయం బైక్‌పై మండల కేంద్రానికి వచ్చి బియ్యం, నిత్యావసర సరుకులు తీసుకొని వెళ్తుండగా కేతిరెడ్డిపల్లి జాతీయ రహదారిపై బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయన్నారు.

స్థానికులు గమనించి చికిత్స కోసం జడ్చర్ల ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు చెప్పారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దాడి చేసిన వారిని శిక్షించాలి

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 15 : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం జవాడలో క్రైస్తవులపై దాడిచేసిన ఆర్ఎస్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులపై కఠిన చర్యలు తీసుకోవాలని మక్తల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గురువారం జాతీయ రహదారిపై ఫ్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పృథ్వీరాజ్ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన మత స్వాతంత్ర్యపు హక్కును అనుసరించి అనుమతి తీసుకొని చేవెళ్ల నియోజకవర్గంలోని జవాడలో క్రైస్తవులు చర్చిని నిర్మించుకుంటే వారిపై ఆర్ఎస్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ నాయకులు భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకొని శిక్షించాలన్నారు.

## ముగిసిన ఇంటర్ ప్రాక్టికల్స్

పాలమూరు, ఫిబ్రవరి 15 : జిల్లాలో ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు గురువారంతో ప్రశాంతంగా ముగిశాయని డీఐఈవో శ్రీధర్‌సుమన్ తెలిపారు. జనరల్ 38 కేంద్రాలు, ఒకేషనల్ 15 కేంద్రాల్లో ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

## పది ట్రాక్టర్ల ఇసుక పట్టివేత

మాగనూర్, ఫిబ్రవరి 15 : మండలంలోని వర్కూర్‌లో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను సీజ్ చేసినట్లు ఆర్ఐ శ్రీశైలం, తాసీల్దార్ సతీశ్‌కుమార్ గురువారం తెలిపారు. వర్కూర్‌లో శివారులోని పొలంలో రైస్‌మిల్లు నిర్మాణం కోసం గ్రామానికి చెందిన కొందరు ఇసుక నిల్వ చేయడంతో తనిఖీలు చేసి పది ట్రాక్టర్ల ఇసుక సీజ్ చేశామన్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవన్నారు.

## టిప్పర్లను అడ్డుకున్న గ్రామస్తులు

మిడ్జిల్, ఫిబ్రవరి 15 : మండలంలోని అయ్యవారిపల్లిలో ఇసుకను అక్రమంగా తరలించడానికి వచ్చిన టిప్పర్లను గ్రామస్తులు అడ్డుకున్నారు. అనుమతి పేరుతో అక్రమ ఇసుక దందా నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు గ్రామస్తులతో మాట్లాడారు. హిటాచీ, టిప్పర్లను వెనక్కి పంపడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

## సీఎంకు లేఖ

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 15 : పాలమూరు పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు నెలకొల్పాలని తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమల ఏర్పాటు ఎంతో అవసరమన్నారు. పరిశ్రమలు స్థాపిస్తే వివిధ కంపెనీలను ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి కల్పించిన వారవుతారని లేఖలో పేర్కొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 15 : మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సామాజిక, ఆర్థిక సాధికారత రంగంలో విశిష్ట సేవలు అందించిన మహిళలను అవార్డులతో సత్కరించేందుకు ప్రభుత్వ నిర్ణయించిందని జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్‌రావు గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశిష్ట సేవ